ధాన్యం కొనుగోళ్లలో
వేగం పెంచాలి

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్ 9: వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. గర్రెపల్లి, భూపతిపూర్, కాట్నపల్లిలోని కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేసి, మాట్లాడారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే విజయరమణారావు
- పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెద్దపల్లి రూరల్: అప్పన్నపేటలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్9: రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు సూచించారు. చిన్నకల్వలలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్లలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని సూచించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, విండో చైర్మన్ మోహన్‌రావు, సీఈవో రమేశ్ ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, నవంబర్ 9: అప్పన్నపేట, అందుగులపల్లి, బ్రాహ్మణపల్లి, రాగినేడు కనగర్తి, కాపులపల్లి, కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం, తుర్కలమద్దికుంట, చందపల్లి, బొంపల్లి, మేరపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు శనివారం ప్రారంభించారు. ఇక్కడ ఏఎంసీ చైర్పర్సన్ ఈర్ల స్వరూప, సురేందర్, సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్, సీఈవో గడ్డి తిరుపతి, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, నాయకులు సందనవేని రాజేందర్ యాదవ్, ఎనగందుల ప్రదీప్‌కుమార్, సంతోష్, కట్కూరి సుధాకర్‌రెడ్డి, మందల సత్యనారాయణరెడ్డి, ఏపీఎం సంపత్‌కుమార్, సీసీలు ఉన్నారు.

జూలపల్లి, నవంబర్ 9: వెంకట్రావ్‌పల్లిలో ధూళికట్ట సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. ఇక్కడ జూలపల్లి ఏఎంసీ చైర్మన్ గండు సంజీవ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కంది మల్లారెడ్డి, వైస్ చైర్మన్ కంది మల్లారెడ్డి, సీఈవో రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కమాన్‌పూర్, నవంబర్ 9: నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం, జూలపల్లి, సిద్ధిపల్లి, పెంచికల్‌పేట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ప్రారంభించారు. ఇక్కడ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు వైనాల రాజు, గుండేటి శ్రీమూర్తి, అడ్వాల చంద్రయ్య, వరాల నరసింహం, మాజీ సర్పంచులు కటకం రవీందర్, అనిత, ఆకుల ఓదెలు, మాజీ ఎంపీటీసీ శంకరయ్య తదితరులు ఉన్నారు.

ముత్తారం, నవంబర్ 9: ముత్తారం, అడవిశ్రీరాంపూర్, జిల్లెలపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి, లక్కారం, సర్వారం, పోతారం, పారుపల్లి, దర్యాపూర్‌లో కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ యాదగిరి రావు శనివారం ప్రారంభించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, సంఘం వైస్ చైర్మన్ కొంరయ్య, డైరెక్టర్లు గోపాల్‌రావు, రమణారెడ్డి, వీరేందర్, నిర్మలపాపయ్య, వెంకటలక్ష్మి ఉన్నారు.

సమగ్ర సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పలు గ్రామాల్లో సర్వే పరిశీలన

పెద్దపల్లి టౌన్: జిల్లా కేంద్రంలో సర్వే చేస్తున్న సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి టౌన్, నవంబర్ 9: జిల్లాలో ప్రారంభమైన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని.. ఇందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో శనివారం సర్వే చేస్తున్న తీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర విషయాలపై సర్వే ఉంటుందని తెలిపారు. ప్రజలు సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బందికి వివరాలు తెలియజేసి సహకరిచాలని కోరారు. ఇక్కడ ఆర్డీవో బొడ్డుల గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సూపర్ వైజర్ సింధూజ, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

సర్వే పరిశీలన..

పెద్దపల్లి/మంథని/కోల్‌సిటీ/జ్యోతినగర్/సుల్తానాబాద్‌రూరల్/ముత్తారం/మంథని రూరల్/కమాన్‌పూర్/రామగిరి/ఓదెల/జూలపల్లి/ధర్మారం, నవంబర్ 9: జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సర్వేను అధికారులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన సర్వేను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల), నగరపాలక కమిషనర్ జే అరుణశ్రీ, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మంథని పట్టణంలో మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమా, ముత్తారం మండలంలో మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీవో రవీందర్, మంథని మండలంలోని పలు గ్రామాల్లో ఆర్డీవో సురేశ్, కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లిలో మంథని ఆర్డీవో కాసబోయిన సురేశ్‌కుమార్, రామగిరిలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, కొంరయ్య, ఓదెలలో ఎంపీడీవో తిరుపతి, తహసీల్దార్ యాకన్న, జూలపల్లి మండలం అబ్బాపూర్‌లో ఆర్డీవో బొడ్డుల గంగయ్య, ధర్మారం, మండలం నందిమేడారం, కటికెనపల్లి, ధర్మారంలో సర్వే తీరును డీపీవో వీరబుచ్చయ్య సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

జాతర ప్రశాంతంగా జరిగేలా చూడాలి: ఏసీపీ

బందోబస్తుపై సూచనలిస్తున్న ఏసీపీ గజ్జి కృష్ణయాదవ్

పెద్దపల్లి రూరల్, నవంబర్ 9: దేవునిపల్లిలో ఈ నెల 13 నుంచి 24 వరకు జరిగే శ్రీ లక్ష్మీనృసింహస్వామి జాతర ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణయాదవ్ సూచించారు. ఆలయ పరిసరాలు, భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను శనివారం అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ఇక్కడ ఏసీపీ వెంట పెద్దపల్లి సీఐలు ప్రవీణ్‌కుమార్, అనిల్‌కుమార్, ఆలయ ఈవో ముద్దసాని శంకరయ్య, ఎస్ఐ స్వామి, తలారి సాగర్, బొక్కల సంతోష్, తదితరులు ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

ట్రాఫిక్ డ్యూటీ చేస్తున్న రమేశ్

పెద్దపల్లి టౌన్, నవంబర్ 9: ద్విచక్ర వాహనదారులు మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని బస్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం, కమాన్ సెంటర్లతో డ్రైంకైన్‌డ్రైవ్‌పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మద్యంతాగి వాహనాలు నడిపిన వారిని కోర్టులో హాజరుపర్చగా, 20మందికి రూ.23వేల జరిమానాను న్యాయమూర్తి విధించారన్నారు. అలాగే కమాన్‌పూర్‌కు చెందిన ఇందారపు రమేశ్‌కు రూ.500 జరిమానాతోపాటు సామాజిక సేవలో శని, ఆదివారాలు ట్రాఫిక్ డ్యూటీ చేయాలని ఆదేశించారన్నారు. రమేశ్ శనివారం ప్రధాన కూడల్లో ట్రాఫిక్ డ్యూటీ చేశాడని తెలిపారు. ఇక్కడ ట్రాఫిక్ ఎస్ఐ సహాదేవ్‌సింగ్, కానిస్టేబుళ్లు రాజిరెడ్డి, ప్రసాద్ ఉన్నారు.

కల్యాణం.. కమనీయం

కమాన్‌పూర్, నవంబర్ 9: మండలంలో స్వయంభువుగా వెలిసిన ఆదివరాహ స్వామి క్షేత్రంలో శనివారం స్వామివారి కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. స్వామివారి క్షేత్రంలోని కల్యాణ మండపంలో స్వామివారితో శ్రీదేవి భూదేవి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు ఘనంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

ఎన్టీపీసీలో సంస్మరణ సభ

జ్యోతినగర్, నవంబర్ 9: సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని పార్టీ కార్యాలయంలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం సంస్మరణ సభ జరిగింది. పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఇక్కడ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు జిందం రాంప్రసాద్, తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, గుడూరి వైకుంఠం, వేముల లక్ష్మణ్, కల్వల రాయమల్లు, మహిపాల్ ఉన్నారు.

ఎన్టీపీసీ పరిహారం ఇప్పించండి

- కలెక్టర్‌కు ఎన్టీపీసీ మొగుల్‌పహాడ్ భూనిర్వాసితుల ఆవేదన

మాట్లాడుతున్న ఎన్టీపీసీ ప్రభావిత మొగుల్‌పహాడ్ భూనిర్వాసితులు

గోదావరిఖని, నవంబర్ 9: ఎన్టీపీసీ సంస్థ పరిహారానికి అసలైన లబ్ధిదారులం తామేనని.. తమకు నష్టపరిహారం ఇప్పించాలని అంతర్గాం మండలంలోని ఎన్టీపీసీ ప్రభావిత మొగుల్‌పహాడ్ గ్రామానికి చెందిన దాదాపు 75మంది భూనిర్వాసితులు శనివారం కలెక్టర్‌ను కోరారు. అనంతరం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1975లో సీలింగ్ చట్టం ద్వారా గ్రామానికి చెందిన రాజావెంకట మురళి మనోహర్‌రావు నుంచి సక్రమించిన మొగుల్‌పహాడ్ గ్రామ సర్వే నంబర్ 01 నుంచి 59వరకు ఉన్న 1,200ఎకరాల భూమికి హక్కుదారులుగా ఉండేవాళ్లమన్నారు. ఈ క్రమంలో 1982లో ఎన్టీపీసీ యాష్‌పాండ్ కోసం 600ఎకరాల భూసేకరణ చేపట్టగా, తమకు నష్టపరిహారం ఇప్పిస్తానని గ్రామ కర్ణదోర రాజేశ్వర్‌రావు నమ్మపలికి తమ భూములకు పాస్‌బుక్‌లు తీసుకున్నాడన్నారు. ఆ తర్వాత ఇతరుల పేరుమీద భూమి ఎక్కించి.. కోర్టు నుంచి నోటీసులు పంపించడంతో తమకు రావాల్సిన నష్టపరిహారం ఆగిపోయిందన్నారు. తమకు మిగిలిన 600 ఎకరాలకు తాజాగా ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు స్టేజ్-2 నిర్మాణానికి గత నెల సెప్టెంబర్ 5న భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ భూముల్లో కూడా తాము పంట సాగులో ఉన్నప్పటికీ.. మళ్లీ మా ఊరి దొర రాజేశ్వర్‌రావు తమకు పరిహారం రాకుండా రెవెన్యూ విభాగంలోని కొందరు అధికారులతో కుమ్మక్కై తమ భూములకు హక్కుదారులు లేకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా మొగుల్‌పహాడ్ భూములపై సమగ్ర సర్వేకు ఆదేశించి నిజమైన లబ్ధిదారులను తేల్చి పరిహారం అందజేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఇక్కడ భూనిర్వాసితులు ముక్కెర మల్లయ్య, చల్ల మల్లారెడ్డి, రవీందర్, నామాల మల్లేశ్, చిలుక శ్రీనివాస్, నామాల రాజయ్య, శ్రీనివాస్, పోరండ్ల చిన్నయ్య, దువ్వాసి నారాయణ, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే
బల్దియాను ముట్టడిస్తాం

కోల్‌సిటీ, నవంబర్ 9: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌లో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదు.. వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకుంటే త్వరలోనే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీపీఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ హెచ్చరించారు. శనివారం 26వ డివిజన్ మార్కండేయ కాలనీలో జరిగిన మహిళా సమాఖ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ పార్టీ అన్ని డివిజన్ల నుంచి పోటీ చేస్తుందని తెలిపారు. ఇక్కడ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ మడికొండ ఓదెక్క, నగర కార్యదర్శి ఆసాల రమక్క, రేణుక, కొత్తూరి రాజమ్మ, సిరిసిల్ల నర్మద, దొంత కమలమ్మ, శోభ, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోపాష్టమి వేడుకలు

కోల్‌సిటీ:గోపాష్టమి వేడుకల్లో పాల్గొన్న వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు

కమాన్‌పూర్, నవంబర్ 9: జూలపల్లిలోని ఆదర్శనగర్‌లో శనివారం గోపాష్టమి పురస్కరించుకొని వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గోమాత పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. గోమాత పూజా విశిష్టతను పూజారి మనోజ్ శర్మ వివరించారు. గోమాతలకు బియ్యం, బెల్లం, ఆవుపాలతో చేసిన క్షీరనాన్ని తినిపించారు. ఇక్కడ వీహెచ్‌పీ సభ్యులు సుద్దాల మూర్తి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, ఉషారేఖ, సంధ్య, పద్మ, అనసూయ, లక్ష్మి, శశికళ, చంద్రకళ ఉన్నారు.

పెద్దపల్లి టౌన్, నవంబర్ 9: గోపాష్టమి సందర్భంగా శనివారం పెద్దపల్లిలో గోమాతకు పూజలు చేశారు. గోమాతను పూజించడం వల్ల ఎంతో పుణ్యం వస్తుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం పేర్కొన్నారు. ఇక్కడ ప్రఖండ అధ్యక్షుడు బత్తుల విజయ్, ఆసరి రమేశ్, మురళీమోహన్, వెంకటేశ్వర్లు, మాతృశక్తి జిల్లా సంయోజక్ తార బాయ్ ఠాకూర్, బొమ్మకంటి రవి, తదితరులు ఉన్నారు.

కోల్‌సిటీ, నవంబర్ 9: విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో నగరంలోని కోదండ రామాలయం, జగద్గురు పీఠం గాంధీనగర్, శ్రీ కాశీ విశేశ్వరాలయం, పవర్‌హౌస్‌కాలనీ, గాంధీనగర్ గోశాలలో గోపాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతూ గోమాతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ భజరంగ్ దళ్ కన్వీనర్ శివ రాములు, గోరక్షా ప్రముఖ్ మద్దెల శ్రీనివాస్, బండ రాజేశ్, భజరంగ్ దళ్ నాయకులు మ్యాడగోని రవీందర్, ఇస్సంపల్లి వెంకన్న, సంపత్ యాదవ్, ములుకుంట్ల శ్రీనివాస్, లింగన్న, సంపత్, తిప్పర్తి శివ, జలేందర్, జక్కం శ్రీనివాస్, కాత్యాయని, తిరుమల, జ్యోతి పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రత్యేక కాంపెయిన్

ఓదెల, నవంబర్ 9: 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18ఏండ్లు నిండే యువతీయువకుల నుంచి ఓటరు నమోదుకు గ్రామాల్లో ప్రత్యేక కాంపెయిన్‌ను శనివారం నిర్వహించారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద శని, ఆదివారం రెండు రోజులు బీఎల్‌వోలు ఉండి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తహసీల్దార్ యాకన్న తెలిపారు. మండలంలోని 40పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌వోలు శనివారం కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 9: పలు గ్రామాల్లో శనివారం ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను ప్రారంభించగా, తహసీల్దార్ వకీల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. అలాగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ రాజేందర్, బీఎల్‌వోలు ఉన్నారు.

రక్షణ పాటించి ఉత్పత్తి సాధించాలి

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 9: రక్షణ పాటించి బొగ్గు ఉత్పత్తి సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రాజెక్టు అధికారి జింగిటీ రాజశేఖర్ సూచించారు. శనివారం ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సైట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓసీపీ-1 ప్రాజెక్టు సింగరేణి వ్యాప్తంగా గొప్ప విశిష్టత కలిగి ఉందన్నారు. దేశ వ్యాప్తంగా బొగ్గు గనులకు ఇచ్చే రేటింగ్‌లో ఓసీపీ-1 5స్టార్ రేటింగ్ సాధించడమే ఇందుకు నిదర్శమన్నారు. ప్రాజెక్టుకు నిర్దేశించిన లక్ష్యంలో సుమారు 50శాతం ఉత్పత్తి సాధించాలని కోరారు. ఇక్కడ గని మేనేజర్ ఉదయ్‌హరిజన్, పీఏ ఉదయ్‌భాస్కర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ డీటీ రావు, ఐఎన్‌టీయూసీ నాయకుడు గడ్డం తిరుపతియాదవ్, అధికారులు పీ శ్రీనివాస్‌రావు, కోటయ్య, ఎల్ వినాయక్, సునీల్‌ప్రసాద్, సాయికృష్ణ ఉన్నారు.

అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సులు

పెద్దపల్లి టౌన్, నవంబర్ 9: కార్తీకమాసం నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ప్రజలు, భక్తుల సౌకర్యార్థం గోదావరిఖని బస్ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 13నుంచి అరుణాచలం శివయాత్ర, దర్శనం కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణ పేర్కొన్నారు. యాత్రకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆయన డిపోలో ఆవిష్కరించి, మాట్లాడారు. అరుణాచలం శివదర్శనం, యాత్ర కోసం బస్సులు నడుపుతున్నామని తెలిపారు. గోదావరిఖని నుంచి అరుణాచలం శివయాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర రూ.4,850 నిర్ణయించినట్లు వివరించారు. అరుణాచల శివయాత్రతోపాటు తిరుపతి, శబరిమల, తదితర తీర్థయాత్రలకు గోదావరిఖని డిపో నుంచి బస్సులను కేటాయించామని తెలిపారు. ఇక్కడ పెద్దపల్లి బస్టాండ్ ఇన్‌చార్జి రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

ఎస్ఓటు జీఎంను కలిసిన నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 9: ఆర్జీ-2 ఏరియా ఎస్ఓటు జీఎం ఎం రాముడిని ఆర్జీ-2 గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, ఎల్ ప్రకాశ్, కే రాజరత్నం శనివారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి సత్కరించారు. ఇక్కడ బీ శ్యాంసన్, గంధం సాంబశివరావు, ఆవుల రవికుమార్, వెంకటేశ్వర్లు, చిట్టంపల్లి మహేందర్, ఏ నర్సయ్య, పిడుగు రమేశ్, మదన్‌మోహన్, రమేశ్, అమృత్, సమత, దివ్య, తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

పెద్దపల్లిటౌన్, నవంబర్ 9: విధినిర్వహణలో ఉన్న ముత్యాల శంకర్ అనే ట్రాఫిక్ కానిస్టేబుల్ రోడ్డుపై అపస్మారస్థితిలో పడి ఉన్న ఓ వ్యక్తిని ప్రభుత్వ దవాఖానకు తరలించి మానవత్వం చాటుకున్నాడు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐటీఐ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అపస్మారస్థితిలో పడి ఉండడాన్ని కానిస్టేబుల్ గమనించాడు. 108కు సమాచారం అందించి ప్రభుత్వ దవాఖానకు తరలించాడు.

యువకుడి మృతి

పెద్దపల్లి రూరల్, నవంబర్ 9: పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన తాడవేని సంజీవ్(28) హైదరాబాద్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు. ఎస్ఐ , కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సంజీవ్‌కు గత నాలుగేళ్ల క్రితమే ముస్త్యాల గ్రామానికి చెందిన మహిళతో వివాహం జరిగింది. కొంత కాలానికే భర్త మద్యం తాగుతున్నాడనే కారణంతో ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్న సంజీవ్ మనస్తాపానికి గురై ఈ నెల 2న పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స కోసం పెద్దపల్లి దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కరీంనగర్‌కు.. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ఈ క్రమంలో అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. సంజీవ్ తండ్రి ముత్యాలు ఫిరాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో కోతులు

- రోజంతా వానరాల హంగామా
- ఇబ్బందుల్లో అన్నదాతలు

ముత్తారం, నవంబర్ 9: మొన్నటివరకు అకాల వర్షాలు రైతన్నకు కంటిమీద కునుకు లేకుండా చేస్తే.. ఇప్పుడు కోతులు ధాన్యాన్ని ధ్వంసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు గానూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తరలించారు. ఈ క్రమంలో వందల సంఖ్యలో కోతులు కొనుగోలు కేంద్రంలో వడ్లు తిట్టూ.. ధాన్యాన్ని చిందర వందర చేస్తూ రైతన్నకు నష్టం చేస్తున్నాయి. గ్రామస్తులపై దాడులు చేస్తూ, పంటపొలాలు, వడ్లను ధ్వంసం చేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బెడద తప్పించాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన వడ్లను తింటున్న కోతులు

చిరు వ్యాపారులకు
పరిహారం చెల్లించాలని 11న దీక్ష

గోదావరిఖని, నవంబర్ 9: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ, గోదావరిఖని పట్టణాల్లోని తొలగించిన చిరువ్యాపారస్తుల దుకాణాలకు నష్టపరిహారం చెల్లించాలని ఈ నెల 11న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఐదు నెలలుగా అభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరిట దుకాణాలను తొలగించడం సరికాదన్నారు. చిరువ్యాపారులకు అండగా బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న నిరసన దీక్షకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అన్నివర్గాల ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

నేటి 'సదర్'ను విజయవంతం చేయండి

కమాన్‌పూర్, నవంబర్ 9: జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద ఆదివారం కుల మతాలకు అతీతంగా నిర్వహించే సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల యాదవ సంఘం అధ్యక్షులు బుద్దుల తిరుపతి యాదవ్, మేకల సంపత్, ఉప్పరి శ్రీనివాస్, శెవ్వ శంకరయ్య, బూస తిరుపతి, మాదాసు మహేశ్, జంగిలి కుమార్, సందివేళ నాగరాజు, సాంబరాజు శనివారం ప్రకటనలో కోరారు. మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన పుట్ట దంపతులు

ఎమ్మెల్సీ కవితతో పుట్ట మధూకర్-శైలజ, కుటుంబ సభ్యులు

మంథని, నవంబర్ 9: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను మంథని మాజీ ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్-పుట్ట శైలజ దంపతులు, వారి కొడుకుకోడలు శ్రీహర్ష-కుశాలి దంపతులతోపాటు కుటుంబ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

బ్రిడ్జి టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, నవంబర్ 9: పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అమర్‌చంద్ కల్యాణ మండపంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న 32వ ఓపెన్ బ్రిడ్జి చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావు శనివారం ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా బ్రిడ్జి గేమ్ క్రీడాకారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొట్టే సదానందం, పెద్దపల్లి ఏఎంసీ చైర్పర్సన్ ఈర్ల స్వరూప, ఎలువాక రాజయ్య, వేముల రామ్మూర్తి, ధర్మయ్య, వీరభద్రరావు, సుధాకర్‌రావు, తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ట్రినిటీ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న చైర్పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, నవంబర్9: రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల